క్లుప్తంగా

ఎమ్మెల్యే దొంతికి పొంగులేటి పరామర్శ



నర్సంపేట : స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిని అతడి తల్లి కాంతమ్మ ఇటీవల మృతి చెందిన క్రమంలో రెవెన్యూ, గృహ నిర్మాణాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ హోం మంత్రి కుందూరు జానారెడ్డి, జనగామ, నాగార్జునసాగర్ ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, కుందూరు జైవీర్‌రెడ్డి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి ఆదివారం పరామర్శిం చారు. తొలుత కాంతమ్మ చిత్రపటానికి నివాళు లర్పించారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల తనిఖీ



గీసుకొండ : మండలంలోని గొర్రెకుంట క్రాస్ రోడ్డు వద్ద స్థానిక పోలీసులు ఆదివారం సాయంత్రం వాహనాల తనిఖీ చేపట్టారు. సీఐ విశ్వేశ్వర్, ఎస్సై కుమార్ పోలీసు సిబ్బందితో కలిసి పలువురికి డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు చేశారు. సరైన పత్రాలు లేని, హెల్మెట్ ధరించని, నిబం ధనలు ఉల్లంఘించిన వాహనదారులపై కేసు లు నమోదు చేసి జరిమానా విధించారు.

ఘనంగా పాస్టర్స్ డే



వర్ధన్నపేట : మండల కేంద్రంలోని ఎక్లేసియా పెంతెకోస్తు చర్చిలో ఆదివారం పాస్టర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ సుమన్ మాట్లాడారు. ప్రజలను సన్మా ర్గంలో నడిపించేందుకు ఏసుక్రీస్తు ప్రయ త్నిస్తుంటాడని తెలిపారు. ఏసుక్రీస్తు బోధనలు మనుషుల ఉత్తమ జీవితానికి బాటలు వేస్తా యన్నారు. క్రైస్తవ సంస్థలు చదువు, ఉద్యోగం తోపాటు నైతిక విలువలు పెంపొందిస్తున్నా యని చెప్పారు. అనంతరం సుమన్‌ను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో అబ్రహం, సునీతమ్మ, శోభ, గోపాల్, రజిత, కుమార్, కృష్ణవేణి, దయాకర్, స్వరూప, బాబు, ట్లేస్సీ, నిస్సి, అక్షయ్, ఆరాధ్య, అవినాశ్, అవంతిక, తదితరులు పాల్గొన్నారు.

కురుమ సంక్షేమ సంఘం డివిజన్ కమిటీ ఎన్నిక



భిక్షపతి, అధ్యక్షుడు

నర్సంపేట : పట్టణం లోని కురుమ సంక్షేమ సంఘం కార్యాలయం లో డివిజన్ కమిటీని ఆదివారం ఎన్నుకు న్నారు. అధ్యక్షుడిగా బుడగొండ భిక్షపతి, గౌరవ అధ్యక్షుడిగా కోరె సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా కంకల రాజు, ఉపాధ్యక్షులుగా పోతరాజు బాబు, అమ్మ రాజేశ్, కోరె రాము, సహాయ కార్యదర్శిగా మొర్రి సంతోశ్, కోశాధికారిగా కంచు రాజు, ముఖ్య సలహాదార్లుగా అమ్మ రాజు, కిరణ్, అమ్మ ఓదెల, అమ్మ కిరణ్‌కుమార్, కార్యవర్గ సభ్యులుగా నరిగె ప్రవీణ్, కోరే రాజేశ్, పోత రాజు లింగన్న, బుడిగొండ కుమారస్వామి, కడారి బీరయ్య, గణకులుగా అల్లి రవి ఎన్నిక య్యారు. ఎన్నికల అధికారులుగా అమ్మ రాజు, కాలే కుమారస్వామి వ్యవహరించారు.

బీసీ సంక్షేమ సంఘం గ్రామ కమిటీ..

నర్సంపేట రూరల్ : బీసీ సంక్షేమ సంఘం పాపయ్యపేట గ్రామ కమిటీని చెన్నారావుపేట మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య ఆధ్వర్యం లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మేడి సాయికృష్ణ, ఉపాధ్యక్షుడిగా చెన్నూరి స్వామి, ప్రధాన కార్యదర్శిగా కందాల వెంకటే శ్వర్లు, ముఖ్య సలహాదారుగా గుర్రం రవి,, కోశాధికారిగా మేడి సంతోశ్, కార్యదర్శిగా ఎర్ర వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి, జిల్లా అధికార ప్రతినిధి వీరస్వామి, నాయకు లు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



పర్వతగిరి : మండలంలోని ఏనుగల్‌కు చెందిన వాకిటి రాజు ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా బాధిత కుటుంబానికి మెపా ఆధ్వ ర్యంలో ఆదివారం ఆదివారం రూ.28 వేల సాయం అందజేశారు. తొలుత మెపా వ్యవస్థా పక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్, నాయకు లు రాజు చిత్రపటానికి నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమం లో మెపా రాష్ట్ర గౌరవ సలహాదారు పులి ప్రభాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నం రాజు, రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పులి రాజేశ్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు చెట్టబోయిన శ్రీనివాస్, పెండ్యాల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ వసతిగృహం మూసివేత

● ముగిసిన 42 ఏళ్ల ప్రస్థానం



తాళం వేసి ఉన్న బీసీ బాలుర హాస్టల్

దుగ్గొండి : మండల కేంద్రంలోని బీసీ బాయ్స్ హాస్టల్ మూసివేతకు గురైంది. 42 ఏళ్లపాటు వేలాది మంది వెనుకబడిన తరగతులకు చెందిన నిరుపేద విద్యార్థులకు ఆశ్రయం ఇచ్చిన సదరు హాస్టల్ భవనం ప్రస్తుతం మూతపడి బోసిపోయింది. 10 మంది విద్యార్థులు మాత్రమే ఉండడంతో వారిని నర్సంపేట హాస్టల్‌కు పంపించగా భవనం నిరుప యోగంగా మారింది.

మండల కేంద్రంలో 1983లో నాటి ప్రభుత్వం బీసీ సంక్షేమ బాలుర హాస్టల్ ఏర్పాటు చేసింది. నాడు 120 మందికి వసతి కల్పించింది. దీంతో వివిధ గ్రామాలకు చెందిన పేద విద్యార్థులు హాస్టల్‌లో చేరి స్థానిక ప్రభుత్వ హైస్కూల్‌లో విద్యాభ్యాసం సాగించారు. ప్రైవేటు భవనాల్లో హాస్టల్ నిర్వహించ గా 2002లో నాటి ప్రభుత్వం హాస్టల్ భవన నిర్మా ణానికి రూ.50 లక్షలు మంజూరు చేయడంతో భవన నిర్మాణం పూర్తి చేసుకుంది. 2002లో సొంత భవనంలోకి హాస్టల్ చేరింది. సుమారు 100 మంది విద్యార్థులకు వసతితోపాటు రీడింగ్ రూమ్, డైనిం గ్ హాల్, కిచెన్ గది, తదితర సౌకర్యాలు కల్పిం చారు. నాటి నుంచి 40 ఏళ్లపాటు పలు మండ లాలకు చెందిన పేద విద్యార్థులు హాస్టల్‌లో చేరి విద్యాభ్యాసం సాగించారు. రెండేళ్లుగా విద్యార్థుల సంఖ్య భారీగా తగ్గింది. దీంతో సంక్షేమ శాఖ అధికారులు హాస్టల్‌ను మూసివేశారు.

నర్సంపేటకు 10 మంది..

హాస్టల్‌లో మిగిలిన 10 మంది విద్యార్థులను బీసీ సంక్షేమ శాఖ అధికారులు రెండు నెలల క్రితం నర్సంపేట బాలుర హాస్టల్‌కు పంపించారు. ఇద్దరు వర్కర్లలో ఒకరిని నల్లబెల్లికి, మరొకరిని నర్సంపేట హాస్టల్‌కు పంపించారు. దీంతో నిత్యం వందలాది మంది విద్యార్థులతో కళకళలాడిన హాస్టల్ భవనం పూర్తిస్థాయిలో మూతపడింది. విశాలమైన గదులు, సువిశాల ప్రాంగణం బోసిపోయింది.

హైస్కూల్‌కు తగ్గిన విద్యార్థుల సంఖ్య

మండల కేంద్రంలో ప్రభుత్వ హాస్టల్ ఉండగా వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులు ప్రవేశాలు పొంది స్థానిక ప్రభుత్వ హైస్కూల్‌లో విద్యాభ్యాసం కొనసాగించారు. హాస్టల్ మూతపడటంతో హైస్కూల్‌లో విద్యార్థుల సంఖ్య భారీగా తగ్గింది.

హాస్టల్ కొనసాగించాలి



హాస్టల్ మూసివేతతో పేదలు విద్యకు దూరం అవుతారు. హాస్టల్ మూసివేతతో స్కూల్‌లో 15 మంది విద్యార్థుల సంఖ్య తగ్గింది. పలు గ్రామాలకు చెందిన విద్యార్థులు ప్రవేశం కోసం వచ్చి హాస్టల్ మూత పడిందని తెలిసి వెళ్లిపోయారు. హాస్టల్ కొనసాగించాలి.

\- ఎలగొండ రామస్వామి, హెచ్‌ఎం, ప్రభుత్వ హైస్కూల్

విద్యాసంస్థల కోసమే వినియోగించాలి



మూతపడిన క్రమంలో బీసీ బాయ్స్ హాస్టల్ భవనాన్ని విద్యాసంస్థల కోసమే వినియోగించాలి. హాస్టల్‌లో అనేక సౌకర్యాలున్నాయి. విశాల మైన గదులు, రెండు అంతస్తుల భవనం, అతిపెద్ద డైనింగ్ హాల్ ఉన్న క్రమంలో ప్రభుత్వం ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేయాలి.

\- కామిశెట్టి ప్రశాంత్, గ్రామస్తుడు

విద్యార్థులు లేక..

హాస్టల్‌లో 10 మంది విద్యార్థులు చేరగా ఆరుగురికి మించి రావడం లేదు. ఉన్నతాధికారుల ఆదేశాల తో హాస్టల్ మూసేశాం. 10 మంది విద్యార్థులను నర్సంపేట హాస్ట ల్‌కు తరలించాము. వర్కర్లను వేరే హాస్టళ్లకు కేటాయించాము.

\- ధరంసోతు వీరన్న, బీసీ సంక్షేమ శాఖ అధికారి

‘స్థానిక’ ఎన్నికల్లో సత్తాచాటాలి

● బీజేపీ ప్రధాన కార్యదర్శి రాణాప్రతాప్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న రాణాప్రతాప్‌రెడ్డి

నల్లబెల్లి : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించి సత్తాచాటాలని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్ర తాప్‌రెడ్డి కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు తడుక వినయ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రం గాపురం ఎంపీటీసీ ఎన్నికల సన్నాహక సమావేశా నికి రాణాప్రతాప్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తర ఫున అన్ని స్థానాల్లో పోటీ చేసి అభ్యర్థులను గెలిపిం చుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, చేపడు తున్న అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ ప్రచారం చేయడంతోపాటు హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని శ్రేణులకు సూచించారు. సమావేశంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాపరెడ్డి, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పృథ్వీ, జిల్లా నాయకులు వనపర్తి మల్లయ్య, బచ్చు వెంకటేశ్వర్ రావు, వల్లె పర్వతాలు, మండల ప్రధాన కార్యదర్శు లు ఈర్ల నాగరాజు, గుగులోతు తిరుపతి, ఉపాధ్య క్షులు గుర్రపు నరేశ్, కార్యదర్శి మర్రి నాగరాజు, కోశాధికారి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సమస్యల పరిష్కారంలో విఫలం



నినాదాలు చేస్తున్న రత్నమాల, నాయకులు

● ఐద్వా జిల్లా కార్యదర్శి రత్నమాల

నర్సంపేట : మహిళా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల అన్నారు. పట్టణం లోని కాకతీయ కాలనీలో బిట్ర స్వప్న అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన సమావేశానికి రత్నమాల ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలు ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో అనేక అడ్డంకులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సమాజం ఎంతో ఉన్నతి సాధించినా, దేశం శాస్త్ర సాంకేతిక రంగాల్లో దూసుకుపోతున్నా మహిళలు అణచివేతకు, అసమానతకు గురవుతూనే ఉన్నారని ఆందోళన వెలిబుచ్చారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై బూటు విసిరిన లాయర్‌ను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాల న్నారు. మహాలక్ష్మి పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఫరీదా, విజయ, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నాటి ఉపాధ్యాయులు, ప్రస్తుత హెచ్‌ఎంతో పూర్వవిద్యార్థులు

దుగ్గొండి : మండలంలోని నాచినపల్లి ప్రభుత్వ హైస్కూల్‌లో 1989–90 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మూడున్నర దశాబ్దాల తర్వాత తాము చదువుకున్న స్కూల్‌లో కలుసుకుని ఆనందంలో మునిగిపోయారు. 80 మంది పూర్వవిద్యార్థులు హాజరై సందడి చేశారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని పరవశించి పోయారు. నాటి తరగతి గదుల్లో తిరుగుతూ ఆనం దంగా గడిపారు. నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఒకరినొకరు ఆలింగనం చేసుకుని సంతోషాన్ని పం చుకున్నారు. స్నేహం కొనసాగించాలని, ఒకరికొ కరు కష్టసుఖాల్లో తోడుండాలని, స్కూల్ అభివృద్ధి కి తోడ్పాటు అందించాలని తీర్మానించుకున్నారు. నాడు విద్యాబోధన అందించిన దేవకర్ల సదానం దం, తిరుపతిరెడ్డి, సారంగపాణి, యుగంధర్ తోపాటు ప్రస్తుత హెచ్‌ఎం జ్యోతిలక్ష్మిని శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

మూఢనమ్మకాలకు చెప్పులతో చెక్..!



నర్సంపేట : పట్టణానికి చెందిన ఓ సామాజిక వేత్త స్థానిక శ్రీరామ్‌నగర్ కాలనీ దారిలో కొబ్బరికాయ లు, నిమ్మకాయలు, కోడిగుడ్లు, పసుపు, కుంకుమ, అన్నం, చెత్త పెట్టడం చట్టరీత్యా నేరమని తెలుపుతూ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. అయినా ఎవరై నా పెడితే పెట్టిన వారి మెడలో పాత చెప్పులు వేసి గుండు గీయించి శ్రీరామ్‌నగర్ వార్డులో తిప్పు తామని పేర్కొన్నారు. కాగా చెప్పులతో మూఢన మ్మకాలకు చెక్ పెట్టేలా ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం చర్చనీయాంశంగా మారింది.

కొమురం భీం పోరాటం మరువలేనిది



నివాళులర్పిస్తున్న పాపారావు, నాయకులు

నర్సంపేట : ఆదివాసీల పక్షాన కొమురం భీం సాగించిన పోరాటం మరువలేనిదని ఆదివాసీ సంక్షేమ సాంస్కృతిక సేవా సంఘం పట్టణ అధ్యక్షుడు సువర్ణపాక పాపారావు తెలిపారు. పట్టణంలో సేవా సంఘం ఆధ్వర్యంలో కొమురం భీమ్ 85వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురం భీం విగ్రహానికి పాపారావు, తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాపారావు మాట్లాడారు. ఆదివాసీల కోసం కొమురం భీం చేసిన త్యాగం మహోన్నతమైనదని తెలిపారు. కొమురం భీం ఆశయాల సాధనకు ఆదివాసీలు నడుం బిగించాలని సూచించారు. హక్కుల సాధన, సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించడమే కొమురం భీమ్‌కు నిజమైన నివాళి అని చెప్పారు. కార్యక్రమంలో సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సువర్ణపాక జగ్గారావు, నాయకులు గొంతి సమ్మయ్య, ఇరుప చంద్రయ్య, తన్నరి కృష్ణ మూర్తి, ధన్నసరి అంజయ్య, విజయ్, కల్తి మహేందర్, వీరస్వామి, నారాయణ, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నివాళి

ఖానాపురం : మండలంలోని దబ్బీర్‌పేటకు చెందిన యాకమ్మ, మంగళవారిపేటకు చెందిన భిక్షం అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతదే హాలకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్‌మో హన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు ఆదివారం పూలమాల వేసి నివాళులరి ్పంచారు. అనంతరం బాధిత కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమాల్లో నాయకులు ముస్తఫా, సాగర్‌రావు, పూల్‌సింగ్, నవీన్, జగన్, తదితరులు పాల్గొన్నారు.

పన్యానాయక్‌తండాలో..

రాయపర్తి : మండలంలోని పన్యానాయక్‌తండా కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు లూనావత్ కిషన్ నాయక్‌ను అతడి కుమారుడు గణేశ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా గణేశ్ చిత్రపటానికి తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్, వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి ఆదివారం నివాళులర్పిం చారు. అనంతరం కిషన్‌ను, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు పెం డ్లి మహేందర్‌రెడ్డి, మాచర్ల ప్రభాకర్, భూక్య సమ్మయ్య, రెంటాల గోవర్ధన్‌రెడ్డి, జినుగు రత్నాకర్ రెడ్డి, ఉల్లెంగుల యాదగిరి, ఉల్లెంగుల నర్సయ్య, మూనావత్ రవి, తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరులో..

ఖానాపురం : మండలంలోని కొత్తూరుకు చెందిన పీరమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఆమె చిత్రపటానికి బీఆర్‌ఎస్ నాయకుడు గుగులోతు లక్ష్మణ్‌నాయక్ నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి క్వింటా బియ్యాన్ని సాయంగా అందజేసారు. కార్యక్రమంలో నాయకు లు ముద్దంగుల రవి, సదర్‌లాల్, రమేష్, బాలునాయక్, అశోక్, కట్టయ్య, కుమారస్వామి, బిక్షపతి పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించాలి



బస్టాండ్ ఆవరణలో హైకోర్టు ప్రతులతో నిరసన తెలుపుతున్న భగత్, నాయకులు

నల్లబెల్లి : తెలంగాణ అసెంబ్లీలో ఆమోదించిన బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని బీసీ హక్కుల సాధన సమితి మండల కన్వీనర్ జక్కుల భగత్ డిమాండ్ చేశారు. సాధన సమితి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో హైకోర్టు పత్రులను ఆదివారం దహనం చేసి నిరసన తెలిపారు. అనంతరం భగత్ మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కాకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని తెలిపారు. వెంటనే బిల్లును ఆమోదించి 9వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు బొడిగె వంశీ, జక్కుల తరుణ్, జక్కుల మణిదీప్, జక్కుల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జాతీయ రహదారి దిగ్బంధం

నర్సంపేట : బీసీ రిజర్వేషన్లపై స్టేను వ్యతిరేకిస్తూ తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘాల పిలుపు మేరకు నేడు (సోమవారం) పట్టణంలోని వరంగల్ రోడ్డులోని అమరవీరుల జంక్షన్ వద్ద జాతీయ రహదారి దిగ్బంధం చేస్తామని బీసీ సంఘం నాయకుడు డ్యాగల శ్రీనివాస్ తెలిపారు. పట్టణంలో బీసీ కుల సంఘాల ముఖ్యనాయకులతో ఆదివారం సాయం త్రం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐక్యపోరాటాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయని స్పష్టం చేశారు. నియోజక వర్గ పరిధిలోని బీసీ కుల సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో బీసీ కుల సంఘాల నాయకులు డ్యాగల శ్రీనివాస్, మహాదేవుని జగదీశ్, కొల్లూరి లక్ష్మీనారాయణ, గుంటి సంజీవ, చింతల నరేందర్, ఎలకంటి విజయ్‌కుమార్, రామగిరి రవి, గట్ల నాగేశ్వరరావు, ఓర్సు సాంబయ్య, చిలువేరు కొమ్మాలు, కందికొండ కుమారస్వామి, కోల వెంకటేశ్వర్లు, మద్దెల శ్రీనివాస్, దూదిమెట్ల మల్లికార్జున్, వేల్పుల కన్నయ్య, లక్కర్సు రమేశ్, గాండ్ల శ్రీనివాస్, ముదురుకోళ్ల రాజు, పుల్లూరి లక్ష్మీనారాయణ, ఎంగళ సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఎంసీపీఐ(యూ) ఆధ్వర్యంలో రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న నాయకులు

గీసుకొండ : ఎంసీపీఐ (యూ) ఆధ్వర్యంలో మండలంలోని వరంగల్–నర్సంపేట రహదారిపై ఆదివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ మోసపూరిత వైఖరి వల్లే హైకోర్టు స్టే విధించిందని తెలిపారు. బీసీలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు కనకం సంధ్య, గూడ సురేశ్, సుధాకర్, రాజమౌళి, రంజిత్, జనార్దన్, శోభన్, కృష్ణమూర్తి, జావెద్, రమ, నసీమా, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

బాకీ కార్డులతో పాలనపై ప్రజాచైతన్యం

● మాజీ జెడ్పీటీసీ పోలీసు ధర్మారావు



బాకీ కార్డులను పంపిణీ చేస్తున్న ధర్మారావు

గీసుకొండ : బాకీ కార్డులు అందిస్తూ కాంగ్రెస్ మోసపూరిత పాలనపై ప్రజలు చైతన్యవంతం కావాలని మాజీ జెడ్పీటీసీ పోలీసు ధర్మారావు కోరారు. మండలంలోని విశ్వనాథపురంలో బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం ఇంటింటికీ కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ధర్మారావు మాట్లాడారు. ఎన్నికలకు ముందు అనేక హామీలు గుప్పించి ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చి సంవత్సరాలు గడుస్తున్నా అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలకూ కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిందని చెప్పారు. బీఆర్‌ఎస్ హయాంలోనే ప్రజలకు సుపరిపాలన అందిందని తెలిపారు. హామీల అమలుపై కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత పాలనపై ప్రజలకు అవగాహన కల్పించాలని శ్రేణులకు సూచించారు. కార్యక్రమంలో నాయకులు అంకతి నాగేశ్వర్‌రావు, పూండ్రు జయపాల్‌రెడ్డి, గుర్రం రఘు, శ్రీనివాస్, జవహర్‌లాల్, కృష్ణ, రాజయ్య, రమేశ్, తిరుపతి, సాంబయ్య, భద్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లతో కార్మికులకు నష్టం



నినాదాలు చేస్తున్న జగదీశ్వర్, నాయకులు

● ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్

వర్ధన్నపేట : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికులకు నష్టం కలిగించే లా ఉన్నాయని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుంచు జగదీశ్వర్ తెలిపారు. పట్టణంలో భూక్యా యాకూబ్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన ఆటో ట్రాలీ యూనియన్ సమావేశానికి జగదీశ్వర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభు త్వం మహిళలకు ఫ్రీ బస్సు సదుపాయం కల్పించి ఆటో కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ఆటో కార్మికులు కుటుంబాలను పోషించుకోలేక దుర్భర జీవితాలు అనుభవిస్తున్నారని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ రవాణా రంగాన్ని కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేయడానికి కుట్ర చేస్తోందని తెలిపారు. ఆటో కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, బీమా కల్పించాలని, సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, నెలకు రూ.4500 చొప్పున భృతి అందించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సమావేశంలో నాయకులు ముక్కెర రామ స్వామి, తాటికాయల రత్నం, కన్నం కుమార్, మాంగ్యా, రమేశ్, శంకర్, శ్రీనివాస్,సంపత్, జన్ను స్వామి తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఇంటర్ విద్యార్థిని మృతి



అక్షిత (ఫైల్)

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ నగరం 16వ డివిజన్ ధర్మారం ప్రాంతానికి చెం దిన ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థిని బొల్లం అక్షిత (17) అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెం దింది. మృతురాలి బంధువుల కథనం ప్రకారం.. ధర్మారం గ్రామానికి చెందిన వీరేశంకు ఇద్దరు కూతుర్లు కాగా పెద్ద కూతురు అక్షిత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. ఆమెకు లివర్‌కు సంబంధించిన అరుదైన వ్యాధి సోకింది. ఆమె తల్లిదండ్రులు పరీక్షలు చేయించగా నిర్ధారణ అయ్యింది. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందింది. అక్షిత మృతితో ధర్మారంలో విషాదం నెలకొంది.